# సిర్గాపూర్‌లో డీసీసీబీ బ్రాంచ్ ప్రారంభం

- ప్రజల శ్రేయస్సుకోరి ఏర్పాటు
- బ్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

సిర్గాపూర్, అక్టోబర్ 1: సిర్గాపూర్‌లో కొత్తగా డీసీసీబి బ్రాంచ్‌ను నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. స్థానికంగా ఓ ప్రైవేటు భవనంలో బ్యాంకు బ్రాంచ్ ఆఫీసును ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో రైతులు, పొదుపు సంఘాల మహిళలు బ్యాంకు లావాదేవీలకు స్థానికంగా ఉన్న ఒక్క బ్యాంకుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే సదుద్దేశంతో, వారి శ్రేయస్సుకోరి అందుబాటులో ఈ బ్యాంకును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నా రు. అనంతరం మండలంలోని 28సెల్ఫ్ హెల్ఫ్ గ్రూపులకు మొత్తం ఈ బ్యాంకు ద్వారా మంజూరు చేసిన రూ. 2కోట్లు కొత్త రుణాల చెక్కులను డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని బొక్కస్ గాం పీఏసీఎస్ కింద రైతులకు మొత్తం రూ. 2కోట్లు రుణ మాఫీని వారి ఖాతాలో జమ చేసినట్లు డీసీసీబీడైరెక్టర్ గుండు వెంకట్‌రా ములు తెలిపారు. అనంతరం చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డికి నాయకులు, రైతులు, బ్యాంకు అధికారులు, శా లువ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుండు వెంకట్‌రాములు, సర్పంచ్ జంగం స్వప్నా, ఎంపీటీసీలు పీరప్ప, శాంతాబాయి, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సంజీవరావు, యాదవరావు, డీసీసీబీ బ్యాంకు మేనేజర్, ఐకేపీ ఏపీఎం, సీసీలు ఆయా గ్రామాల అనుబంధ సంస్థల నాయకులు పాల్గొన్నారు.



కొత్త డీసీసీబీ బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, చైర్మన్ దేవేందర్‌రెడ్డి

# ఘనంగా స్వచ్ఛ భారత్

**మండలాలు, గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలోని భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసి శ్రమదానం చేశారు. పచ్చదనం పరిశుభ్రత మనందరి బాధ్యత అంటూ చీపుర్లు పట్టి రోడ్లను శుభ్రం చేశారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని పలు గ్రామాల్లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. నీటి ట్యాంకులు శుభ్రం చేయడంతో పాటు రోడ్లపై ఉన్న చెత్తా చెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలిగించారు.**

*- జోన్‌బృందం, అక్టోబర్ 1*



నారాయణఖేడ్ : స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఖేడ్‌లో రోడ్డు శుభ్రం చేస్తున్న డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



కల్హేర్ : శ్రమదానంలో చెత్తను తొలిగిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



అందోల్: జోగిపేటలో పరిసరాలు శుభ్రం చేస్తున్న కౌన్సిలర్ ధనలక్ష్మిఅనిల్, కాలనీవాసులు



చౌటకూర్ : కోర్పోలులో స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న సర్పంచ్, బీఆర్‌ఎస్ నాయకులు



పుల్కల్ : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ శ్రవణ్‌కుమార్, ఎంపీటీసీ శ్రీనివాస్‌చారి

## రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

మనూరు, అక్టోబర్ 1: రోడ్ల అభివృద్ధికి ప్రభు త్వం ప్రత్యేక కృషి చేస్తూ నూతన రోడ్లను నిర్మిస్తుందని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పుల్‌కుర్తి గ్రామం వద్ద 161బి జాతీయ రహదారి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ నుంచి బీదర్ వరకు 46కి.మీటర్లకు రూ. 513కోట్లు మంజూరు అయ్యాయన్నారు. రోడ్డు నిర్మాణంతో బీదర్ వెళ్లేందుకు ఇబ్బందులు తీరనున్నాయన్నారు.

గతంలో ఈ ప్రాంతం నుంచి వాహనదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని నూతన రోడ్డు నిర్మాణంతో రోడ్డు వెంబడి ఉన్న గ్రామాలన్ని అభివృద్ధికి నోచుకున్నాయన్నారు. అనంతరం కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ నాణ్యతతో కూడిన పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు విఠల్‌రావు, ఎంపీటీసీలు అంబారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు నాగప్ప, శివాజీరావు, నాయకులు రవిందర్‌నాయక్, నాగేందర్, శివశంకర్ పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## జహీరాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ

జహీరాబాద్, అక్టోబర్ 1: జహీరాబాద్ పట్టణంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలో ఈద్గా మైదానం నుంచి ప్రధాన రోడ్డు పై ముస్లిం యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈద్గా మైదానంలో ముస్లిం పెద్దలు సామూహిక వివాహలు జరిపించారు. వేడుకల్లో రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, నియోజకవర్గ సమన్వయకర్త దేవీప్రసాద్‌రావు, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్ తన్వీర్, బీఆర్‌ఎస్ నాయకుడు ఢిల్లీ వసంత్‌కుమార్, రైల్వే బోర్డు సభ్యుడు షేక్ ఫరీదు, జహీరాబాద్ పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి సయ్యద్ మోహినోద్దీన్, శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు ఇజ్రాయిల్‌బాబీ, మోహిన్ ఉన్నారు.



జహీరాబాద్ : ఈద్గామైదానంలో నిర్వహించిన సామూహిక వివాహ వేడుకల్లో పాల్గొన్న దేవీప్రసాద్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్

## జూనియర్ లైన్‌మన్‌కు నియామక పత్రం అందజేత

జహీరాబాద్, అక్టోబర్ 1: బీఆర్‌ఎస్ ప్రభుత్వం అర్హత ఉన్నవారికి ప్రభుత్వ ఉద్యోగాలు కలిపిస్తున్నదని రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, నియోజకవర్గ సమన్వయకర్త దేవిప్రసాద్‌రావు, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని అతిథి హోటల్‌లో ఝరాసంగం మండలంలోని బిడెకన్నె గ్రామనికి చెందిన కుమ్మరి నర్సింహులుకు ట్రాన్స్‌కోలో జూనియర్ లైన్‌మెన్ ఉద్యోగ నియామకపత్రం అందజేశారు. నిరుద్యోగులు కష్టపడి చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు దత్తుపాటిల్, సంజీవ్, విఠల్, పెంటయ్య తదితరులు ఉన్నారు.



బెడెకన్నె గ్రామనికి చెందిన కుమ్మరి నర్సింహులుకు జూనియర్ లైన్‌మెన్ నియమకపత్రం అందజేస్తున్న దేవిప్రసాద్‌రావు

## ఘనంగా వినాయక నిమజ్జనం

మునిపల్లి,అక్టోబర్1: మునిపల్లిలో ఖుషి యూత్ ఆధ్వర్యంలో ఆదివారం గణేశ్ నిమజ్జనం వైభంగా నిర్వహించారు. యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిమజ్జనంలో అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సాయికుమార్, ప్రధాన కార్యదర్శి మంతురి శశికుమార్, సర్పంచ్ రమేశ్ ఉన్నారు.



గణేష్ నిమజ్జనంలో పాల్గొన్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కల్హేర్, అక్టోబర్ 1 : కల్హేర్‌లోని ప్రభుత్వ కార్యాలయ సముదాయాలకు వెళ్లే దారిలో సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభమైనట్లు ఎంపీడీవో సంగ్రామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహసీల్ కార్యాలయం, వ్యవసాయ శాఖ కార్యాలయం, మండల వనరుల కేంద్రం, వెలుగు కార్యాయలయం, రైతువేదిక, మండల ప్రజాపరిషత్ కార్యాలయాలకు వెళ్లే దారిలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల కింద రూ. 2.20 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ మేరకు కల్హేర్, పిట్లం వెళ్లే దారి నుంచి తహసీల్ కార్యాలయం వరకు 60మీటర్లు సీసీరోడ్డు నిర్మాణం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సంగప్ప, ఉప సర్పంచ్ సాయిలు, ఎంపీవో శ్రీనివాస్, కార్యదర్శి కృష్ణచారి ఉన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంపీడీవో సంగ్రామ్

## జహీరాబాద్ బైపాస్‌లో రోడ్డు ప్రమాదం

జహీరాబాద్, అక్టోబర్ 1: పట్టణంలోని బైపాస్ రోడ్డులో ప్రమాదం జరిగి ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం మధ్యాహ్నం పట్టణ శివారులోని బైపాస్ రోడ్డులో డీసీఎం, కారు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. కర్ణాటక వైపు నుంచి డీసీఎం వస్తుండగా అదే రోడ్డుపై వెనుక నుంచి కారు వస్తుండగా, కారు వెనుక ఉన్న లారీ అతివేగంతో వచ్చి కారును ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. కారును లారీ ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. కారులో ఇద్దరు మహిళలు, డ్రైవరు, యువకుడు ఉన్నారు. గాయాలు కావడంతో జహీరాబాద్ ఏరియా దవాఖానకు తరలించారు.